రైతులకు వెంటనే 'రైతుభరోసా' ఇవ్వాలి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వెల్లువెత్తిన నిరసనలు

మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర

మధిర, అక్టోబర్ 20 : రైతులకు ఇవ్వాల్సిన వానకాలం రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ కన్నెర చేసింది. రైతులను మోసం చేసినందుకు నిరసనగా జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. మధిర పట్టణంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు చిత్తారు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కటికల సత్యనారాయణరెడ్డి, మధిర మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ యన్నంశెట్టి అప్పారావు, పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, మధిర పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, మర్లపాడు మాజీ సర్పంచ్ వేమిరెడ్డి నాగిరెడ్డి, వివిధస్థాయిలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు బొగ్గుల వీరారెడ్డి, కపిలవాయి జగన్మోహన్‌రావు, భువనగిరి నారాయణరావు, జేవీ రెడ్డి, ఆళ్ల నాగబాబు, పరిశా శ్రీనివాసరావు, శివ, పల్లిపాట కోటేశ్వరరావు, చీదిరాల రాంబాబు పాల్గొన్నారు.

బోనకల్లులో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బోనకల్లు మండలంలో..

బోనకల్లు, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుబంధు పథకాన్ని అమలుచేసి రూ.15 వేలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఎకరాకు రూ.10 వేలు రెండు పంటలకు కేసీఆర్ చెల్లించారన్నారు. కార్యక్రమంలో మోదుగుల నాగేశ్వరరావు, తన్నీరు పుల్లారావు, పారా ప్రసాద్, కొనకంచి నాగరాజు, చంటి, కంచర్ల బాబు, రామారావు, కృష్ణారావు పాల్గొన్నారు.

ముదిగొండ మండలంలో..

ముదిగొండ, అక్టోబర్ 20 : ముదిగొండ బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రతి పథకంలో కటింగులు పెట్టి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పంట బోనస్‌పై కూడా ఇంతవరకూ స్పష్టత ఇవ్వలేదని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోట్ల ప్రసాద్, హరిప్రసాద్, గడ్డం వెంకటి, కాజా, పచ్చ సీతరామయ్య, బంక మల్లయ్య పాల్గొన్నారు.

ఎర్రుపాలెం మండలంలో..

ఎర్రుపాలెం, అక్టోబర్ 20 : మండల పరిధిలోని మీనవోలు సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. రైతుబంధు ఇస్తామని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, నాయకులు శీలం కవిత, రామకోటేశ్వరరావు, మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, కిషోర్‌బాబు, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పవన్, సుజాత, భాస్కర్‌రావు, బాలరాజు, యాకోబు, రవి, రామకృష్ణ, షేక్ హుస్సేన్, శ్రీనివాసరావు, సాహితీ, నాగమణి, రైతులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి మండలంలో..

కూసుమంచి(నేలకొండపల్లి), అక్టోబర్ 20 : రైతుభరోసాను రూ.7,500లకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వానకాలం పూర్తి కావస్తున్నా రైతులకు డబ్బులు జమ చేయలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అన్నారు. నేలకొండపల్లిలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేసి కోదాడ-ఖమ్మం రహదారిపై రాస్తారొకో నిర్వహించారు. రుణమాఫీ విషయంలో స్పష్టత లేకుండా పోయిందన్నారు. రైతుభరోసాను వెంటనే రైతులకు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, యాతాకుల భాస్కర్ హుస్సేన్ పాల్గొన్నారు.

నమ్ముకున్నోడే హతమార్చాడు..

కేసు వివరాలు వెల్లడించిన పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రఘు

పెనుబల్లి, అక్టోబర్ 20 : కల్లూరు మండలంలోని పల్లపుకుంట చెరువులో ఈ నెల 15వ తేదీన గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన కేసును పోలీసులు చేధించారు. ఆదివారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏసీపీ రఘు ఆ వివరాలను వెల్లడించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్ భార్యను వదిలేసి ఒంటరిగా కరెంట్ పనిచేస్తూ జీవిస్తున్నాడు. కరెంట్ పని నిమిత్తం కొత్తగూడెం వెళ్లిన ప్రసాద్ అక్కడ వివాహిత నర్సమ్మతో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారడంతో నర్సమ్మ భర్తను వదిలేసి ప్రసాద్‌తో కలిసివచ్చి నాలుగేళ్లుగా లక్ష్మీపురం గ్రామంలో సహజీవనం చేస్తున్నారు. అయితే ప్రసాద్ పనినిమిత్తం నెల్లూరు వెళ్లి అక్కడ మల్లీశ్వరి అనే మరో మహిళను పెళ్లి చేసుకున్నాడు. ఇది తెలిసిన నర్సమ్మ కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గ్రామపెద్దలకు సైతం విషయం తెలియజేసింది. మల్లీశ్వరిని వదిలేసి తన వద్దకు వచ్చి ఉండాలని ప్రసాద్‌తో నర్సమ్మ గొడవపడుతూ వస్తున్నది. గ్రామంలో పంచాయతీ పెట్టి పరువు తీయిస్తానని బెదిరించడంతో భయాందోళనకు గురైన ప్రసాద్ మల్లీశ్వరిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని పన్నాగం పన్నాడు. సెప్టెంబర్ 29న కల్లూరు శివారులోని పల్లపకుంట చెరువు వద్దకు నర్సమ్మను ప్రసాద్ రమ్మని చెప్పాడు. అక్కడకు వెళ్లిన నర్సమ్మను కణిత భాగంలో చేతితో ప్రసాద్ గాయపర్చగా అప్పటికే చెట్టుచాటున దొక్కొని ఉన్న మల్లీశ్వరి చీరతో మెడకు ఉరివేసి ఇద్దరు కలిసి చీరెను గట్టిగా బిగించి నర్సమ్మను హత్య చేశారు. హత్య జరిగిన కొన్నిరోజుల తర్వాత మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో విషయం వెలుగుచూసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో భయాందోళకు గురైన ప్రసాద్, మల్లీశ్వరి నర్సమ్మను తామే హత్య చేశామని పోలీసులు ఎదుట లొంగిపోయారు. హత్యానేరాన్ని అంగీకరించిన ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ రఘు కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. సీఐ ముత్తులింగం, ఎస్సై షాకీర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం, అక్టోబర్ 20: విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా మండలంలోని వేపకుంట్ల 11 కేవీ ఫీడర్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని రఘునాథపాలెం ఏడీఈ సంజీవ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చెరువుకొమ్ము తండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **వస్తెబోయిన రాఘవమ్మ** W/o. **వస్తెబోయిన కృష్ణయ్య**, వయస్సు : 46సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం:** ఇ.నెం.3-142/1,పాత కుప్పెనకుంట్ల గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతర ములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, పెనుబల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా, పాత కుప్పెనకుంట్ల గ్రామపంచాయితీ, కుప్పెనకుంట్ల గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా 6వ వార్డులో, పాత కుప్పెనకుంట్ల గ్రామంలో ఉన్న నివేశన స్థల సర్వే నెం. 104/ఆ మింజమలే, **డాక్యుమెంట్ నెం: 959/2024,** విస్తీర్ణము : 726 చ॥గ॥ స్థలమునకు సరియగు 607.02 చ॥మీ॥ల నివేశన స్థలము మరియు అందు నిర్మించియున్న ఇంటి నెం.3-142/1వ నెంబరు గల ఎసిసి రేకుల షెడ్డు 770 చ॥అ॥, లెట్రిన్ బాత్రూమ్ 40 చ॥అ॥ మంచినీటి పంపు, కరెంట్ సర్వీస్ కనెక్షన్, నాలుగు వైపులా ప్రహరీగోడ యున్నదుగా వున్న ఆస్తికి హద్దులు : **తూర్పు**: వస్తెబోయిన విశ్వనాథం గారి స్థలము, ఆస్తి కొలత 229 అ॥, **దక్షిణము** : దొడ్డా ఇనందం గారి స్థలము, ఆస్తి కొలత 28.5అ॥, **పడమర** : వస్తెబోయిన నాగేశ్వరరావు గారి స్థలము, ఆస్తి కొలత : 229 అ॥, **ఉత్తరం:** గ్రామపంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 28.5 అ॥.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

నేడు సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖమ్మం వ్యవసాయం, అక్టోబర్ 20: ఖమ్మం ఏఎంసీ పరిధిలోని గుర్రాలపాడు గ్రామంలో జీఆర్ఆర్ జిన్నింగ్ మిల్లు వద్ద భారత పత్తి సంస్థ(సీసీఐ) కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ప్రారంభిస్తారు. ఖమ్మం ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఉదయం 8.30 నిమిషాలకు ప్రారంభ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **కొమ్మనబోయిన దుర్గ** W/o. **రమేష్**, వయస్సు :31సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం:** ఇ.నెం.1-68, నూతనకల్ గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతర ములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పరిషత్, ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, కలకోడిమ గ్రామపంచాయితీ, కలకోడిమ గ్రామరెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 191/అ2, దాఖలా య.0.08$^{1/2}$ కుంటల మింజమలే, **డాక్యుమెంట్ నెం: 1988/2018,** విస్తీర్ణము : 605.00 చ॥గ॥లకు సమానమగు 508.2 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:**తూర్పు**:ఆదూరివెంకటి గారి ఇల్లు,**పడమర** :గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం:** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము** : ఆదూరి సామ్రాజ్యం గారి ఇల్లు (ఈ రోజున రిజిష్ట్రి కాబడిన ఇల్లు)

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

భార్గవ్ పెళ్లి వేడుకల్లో బీఆర్ఎస్ శ్రేణులు

వేంసూరు/ పెనుబల్లి, అక్టోబర్ 20 : సత్తుపల్లి మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కుమారుడు భార్గవ్ వివాహ రిసెప్షన్ ఖమ్మం పట్టణంలోని బోనకల్లు రోడ్డు గల శ్రీలక్ష్మీగార్డెన్స్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో వేంసూరు, పెనుబల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రిసెప్షన్ వేడుకకు పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులను సండ్ర వెంకటవీరయ్య కృతజ్ఞతలు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

వృద్ధులకు రగ్గుల పంపిణీ

మధిర, అక్టోబర్ 20 : మధిర పట్టణంలోని పది మంది వృద్ధులకు లంకా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు. ఆజాద్‌రోడ్డులో సామాజిక సేవకుడు లంకా కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టల కేంద్రానికి మహంకాళి వెంకటశ్రీనివాసరావు రగ్గులను అందించారు. వాటిని లడకబజార్‌లోని నిరుపేద వృద్ధులకు కొండయ్య అందజేశారు. లంకా సేవా ఫౌండేషన్ వలంటీర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ చేస్తున్న కొండయ్య

జీఓ నంబర్ 29 రద్దు చేయాలి

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 20: జీఓ నంబర్ 55 ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని, జీఓ నంబర్ 29 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. జీఓ 29 ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వ్ అభ్యర్థులను కూడా రిజర్వ్ కోటాలోనే పరిగణిస్తారని, ఈ కారణంగా ఇతర అభ్యర్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని పరిష్కరించాలని కోరారు. నాయకులు శ్రావణ్, వంశీ, రాకేష్, ప్రతాప్, సునీల్, గోపి పాల్గొన్నారు.

టీవీఎస్‌ను ఢీకొట్టిన బైక్

ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

వేంసూరు, అక్టోబర్ 20 : మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఇరువురికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. శంభునిగూడెం గ్రామానికి చెందిన పెద్దబోయిన జమలయ్య టీవీఎస్ మోపెడ్‌పై పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్తుండగా కల్లూరుగూడెం పంచాయతీ గొల్లగూడెం గ్రామానికి చెందిన చిలక గోపి(25), రచూరి వంశీలు బైక్‌పై గూడూరు వైపు వెళ్తుండగా కల్లూరుగూడెం గ్రామ శివారులో టీవీఎస్‌పై వెళ్తున్న వ్యక్తిని వెనుక నుంచి ఢీకొట్టారు. దీంతో చిలక గోపి రోడ్డుపై పడిపోయి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వంశీ, జమలయ్యకు తీవ్రగాయాలు అవ్వగా 108 ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పలువురి ప్రాణాలు తీసిన పిడుగు

భూక్యా శారద

తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 : మండలంలోని బచ్చోడుతండాలో శనివారం పిడుగుపాటుకు గురైన భూక్యా శారద(35) చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం మిర్చితోటలో కలుపు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగుపడి శారదతోపాటు ఆమె కూతరు దేవి, మరో మహిళ ధరావత్ జీజా గాయపడిన విషయం విదితమే. శారద ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందింది. ఆమెకు భర్త శంకర్, ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మిగతా ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం కావాలి

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 : దివ్యాంగులు స్వయం ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఎస్బీఐ ఆర్సీటీ డైరెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పిండిప్రోలులో ఆదివారం ఇండియా, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్బీఐ ఆర్సీటీ సహకారంతో దివ్యాంగులకు వ్యాపార అభివృద్ధి నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎస్బీఐ ఆర్సీటీ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడంతోపాటు రుణ మంజూరుకు సిఫార్స్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎనెబుల్ ఇండియా తెలంగాణ రాష్ట్ర మేనేజర్ కొత్త మల్లికార్జున్, ఎస్ఆర్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ధ్రువీకరణ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

సాయిబాబా మరణం తీరని లోటు

సాయిబాబా చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 20 : ప్రముఖ కవి, రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా విద్యార్థులు, ఆదివాసీలు, కార్మికులు, అణగారినవర్గాల హక్కుల కోసం పోరాడిన మహామేధావి అని సత్తుపల్లి డివిజన్ ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో సాయిబాబా సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులు ఆర్.వీ.కుమార్, ఎల్.ఎస్.రెడ్డి, గడ్డం శ్రీనివాసరావు, నజీరుద్దీన్, దుర్గారావు, జీ.వీ.రావు పాల్గొన్నారు.

కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

కారేపల్లి, అక్టోబర్ 20 : మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వివిధప్రాంతాల నుంచి భక్తులు కుటుంబసమేతంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి కొత్తలంక కైలాసశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక, గోత్రనామ పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. పలువురు వాహన పూజలు జరిపించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయశాఖ అధికారి కొండకింది వేణుగోపాలాచార్యులు, సిబ్బంది పగడాల మోహన్‌కృష్ణ, మోహన్‌చౌహాన్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఫార్మసీ ప్రవేశాల కౌన్సెలింగ్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 20: టీజీ ఎప్‌సెట్-2024 ద్వారా బీ-ఫార్మసి, ఫార్మా-డి కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 21 నుంచి 23 వరకు నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన (కౌన్సెలింగ్) ఉంటుంది. ప్రిన్సిపాల్ జాకీరుల్లా ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

కూచిపూడిలో ఖమ్మం విద్యార్థిని ప్రతిభ

రఘునాథపాలెం, అక్టోబర్ 20: ఖమ్మం నగరానికి చెందిన మమత డెంటల్ కళాశాల డీన్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు కుమార్తె మాన్వి కూచిపూడి నృత్యంలో సత్తా చాటింది. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేద్రాద్రి నగరంలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీ మువ్వా గోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన నర్తనోత్సవంలో మాన్వి తన నృత్యంతో సభికుల మన్ననలు పొందింది. ఆమెను మమత డెంటల్ కళాశాల ప్రొఫెసర్లు అభినందించారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, అక్టోబర్ 20: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు. గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

రామారావు కుటుంబానికి పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 20 : సత్తుపల్లికు చెందిన చీకటి రామారావు తండ్రి ధర్మయ్య ఇటీవల మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి తుమ్మల వెంట కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నరసింహారావు, కొల్లి వెంకటేశ్వరరావు, కిలారు వెంకటేశ్వరరావు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంజేపీ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న పీఈటీ

కొణిజర్ల, అక్టోబర్ 20 : ఈ నెల 27వ తేదీన రంగారెడ్డిలో జరగబోయే 45వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు ఎంజేపీ వైరా బాయ్స్ స్కూల్ విద్యార్థులు నిహాన్, మణికంఠ అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆర్‌సీవో భ్యూలరాణి, కన్వీనర్ జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ జాహిద, పీఈటీ రవి, ఏటీపీ పద్మజ, డిప్యూటీ వార్డెన్ నరసింహారాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఐద్వా సభలను జయప్రదం చేయండి

ప్రచారం నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు

వైరాటౌన్, అక్టోబర్ 20 : కొత్తగూడెంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత కోరారు. ఆదివారం ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్, హనుమాన్ బజార్, బ్రాహ్మణపల్లి, సోమవరం గ్రామాల్లో వాల్‌పోస్టర్స్ వేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ రజిత మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికి పరిమితం చేయాలనే బీజేపీ కుట్రలకు వ్యతిరేకంగా ఐద్వా నిరంతరం పోరాడుతుందన్నారు. అక్టోబర్ 21, 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర బహిరంగ సభలను జయప్రదం చేయాలని, మహిళలు భారీసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు బత్తుల ప్రమీల, చావా కళావతి, గుడిమెట్ల వెంకటరమణ, బండారి కరుణ, కుదురుపాక నాగమణి, యలదండి సక్కుబాయి, గుండ్ల కళ్యాణి, గౌలికర్ సుస్మిత, జ్యోత్స్న, పొన్నం యశోధ, రాణి, సారా, శైలజ, యలదండి జగన్మోహిని పాల్గొన్నారు.

తూటికుంట్లలో రైతు మృతి

బోనకల్లు, అక్టోబర్ 20 : మండలంలోని తూటికుంట్ల గ్రామంలో పిడుగుపాటుతో ఓ రైతు మృతిచెందిన ఘటన ఆదివారం చో